క్లుప్తంగా

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు



తనిఖీలు చేస్తున్న కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి

కనిగిరిరూరల్: ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ పి. కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ చర్యలు భాగంగా పలు దుకాణాలను తనిఖీ చేశారు. కొట్లబజార్, ఎంఎస్ఆర్ రోడ్డు, తీగల గొంది తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్లాస్టిక్ కవర్లకు విక్రయిస్తున్న దుకాణ యజమానులకు రూ. 10 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మళ్లీ ఇవి పునరావృతమైతే షాపులను సీజ్ చేస్తామని తెలిపారు. శానటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, రమణారెడ్డి, నాగలక్ష్మి, నాగజ్యోతి, బాషా తదితరులున్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



టంగుటూరు: పిల్లలు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ నిర్వహకుడు జి. వర్ధనరాజు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

పామూరులో మోస్తరు వర్షం

పామూరు: మండల కేంద్రమైన పామూరుతో పాటు మండలంలోని పలుగ్రామాల్లో ఆదివారం సాయంత్రం, రాత్రి మోస్తరు వర్షం కురిసింది. కాగా గత రెండు రోజులుగా తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడ్డ ప్రజలకు.. వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. నిమ్మతో పాటు ఇటీవల సాగుచేసిన పైర్లకు ఊరటనిచ్చింది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



గాయాల పాలైన క్షతగాత్రుడు మాధవ

టంగుటూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన కొండపి ఫ్లైఓవర్ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. టోల్ ప్లాజా, 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. జమ్ములపాలెం గ్రామానికి చెందిన మాధవ కుటుంబ సభ్యులతో స్వగ్రామం నుంచి ఒంగోలు వెళుతుండగా గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చి ఢీకొంది. దీంతో మాధవకి ఎడమ కాలు విరగగా, మరో ద్విచక్రవాహనదారునికి స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు.

ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవం



తోట శ్రీనివాసులు, జేఎస్ ఆనంద్‌బాబు

సీఎస్‌పురం(పామూరు): ఏపీటీఎఫ్ సీఎస్ పురం మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా జె.ఎస్.ఆనంద్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన సీఎస్‌పురం వడ్డె పాలెం పాఠశాలలో ఆదివారం ఏపీటీఎఫ్ సీఎస్‌పురం మండలశాఖ నూతన కమిటీ ఎన్నికలు ఏపీటీఎఫ్ ఎన్నికల అధికారి, రాష్ట్రకౌన్సిలర్ పి.రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్షులుగా తోట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా జె.ఎస్.ఆనంద్‌బాబు, ఉపాధ్యక్షులుగా టి.లక్ష్మీనారాయణ, ఎ.సాయికుమార్, డి.పున్నమ్మ, కార్యదర్శులుగా బి.శ్రీనివాసులు, బత్తుల రవీంద్ర, గండి సురేష్, షేక్.రెహానాతో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు.

యథేచ్ఛగా కాలువల ఆక్రమణ

- కనిగిరి పట్టణంలో అదృశ్యమవుతున్న ప్రధాన కాలువలు
- సర్వేలతో అధికారుల హడావుడి
- చిన్నపాటి వర్షానికే పొంగి పొర్లుతున్న వాగులు
- ఇళ్లల్లోకి వర్షపు నీరు, మురుగు నీరు

కనిగిరి రూరల్:

ఓ వైపు కాలువల ఆక్రమణలు.. మరో వైపు కాలువల్లో కదలని పూడిక తీతలు.. పూడిక తీతలకు లక్షల నిధులు ఖర్చు అయినా.. పెద్ద కాలువల్లో కదలని మురుగు.. ఇదీ కనిగిరి పట్టణ దుస్థితి. సుమారు 24.5 చ. కి.మీ విస్తీర్ణం కలిగిన కనిగిరి పట్టణంలో 20 వార్డులు....14,250 గృహాలున్నాయి. వీటికి అనుసంధానంగా మూడు విలీన గ్రామ పంచాయతీలున్నాయి. అయితే వాటికి అనుసంధానంగా కలిగిన చరిత్ర కలిగిన వాగులు యథేచ్ఛగా ఆక్రమణలు గురవుతున్నాయి. ఫలితంగా చిన్నపాటి వర్షానికే నీరు రోడ్లపై ప్రవహించడం.. నీటి కాలువల నుంచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి.

కాలువలు ఇలా..

కనిగిరి అనగానే గుర్తుకు వచ్చేది కొండ.. అయితే ఈ కొండను ఆనుకుని మూడు, నాలుగు ప్రధాన కాలువలు ప్రవహిస్తున్నాయి. రెండు కాలువల్లో 12, 13 వార్డుల ద్వారా ప్రవహించి పెద్ద చెరువు, పాలేరు నదిలో కలుస్తుండగా.. మరో రెండు వాగులు 1, 2, 3 వార్డుల ద్వారా ప్రవహించి నాగుల చెరువు, పాలేరు నది వాగులో కలుస్తున్నాయి. అయితే ఈ వాగులు ఉధృతంగా ప్రవహించినప్పుడు.. అమ్మో వాగుల్లో ప్లాట్లు అని భయపడుతున్నప్పటికీ.. కాలం వెళ్లాక.. రియల్టర్లు, అక్రమణదారులు దాన్ని కప్పిపుచ్చి ప్రజలకు అంటగట్టి మోసం చేస్తున్నారు. కనిగిరి పట్టణంలో ప్రధాన కాలువలు ఒక్కోటికిగా పరిశీలిస్తే.. ప్రతి కాలువ కనీసం 4 నుంచి 5 కి.మీ పొడవులో ప్రధాన పట్టణంలో ప్రవహిస్తున్నట్లు రికార్డులున్నాయి. సుమారు 15 నుంచి 16 అడుగుల వెడల్పులో ఉన్న ఈ కాలువలు కొన్ని కుంచించుకుని పోయి 3, 4 అడుగులకు చేరగా..మరి కొన్ని ఆనవాళ్లు లేకుండా పోయాయంటే అతిశయోక్తి కాదు.



కొత్తూరు అలుగు వద్ద కాలువ పరిస్థితి

ఆరంభంలో హడావుడి ఆ తర్వాత.. గప్ చుప్ ..

కనిగిరికి వచ్చిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తొలుత కనిగిరి పెద్ద కాలువల ఆక్రమణ వెలికి తీత అంటూ రెవెన్యూ, మున్సిపల్ రికార్డుల ఫైళ్లు పట్టుకుని రెవెన్యూ సర్వే సిబ్బందిని వెంట తీసుకుని హడావుడి చేస్తారు. సర్వేలు చేస్తారు.. కొందరికి నోటీసులు కూడా ఇస్తారు.. ఆ తర్వాత ఏం ఒత్తిడి వస్తోందో.. ఏం మతలబు జరుగుతుందో.. తెలియదుకానీ ఒక్క సారిగా ఫైల్స్ సర్దేసి మిన్నకుండి పోతారు.

చిన్నపాటి వర్షానికే రోడ్లపైకి ఇళ్లల్లోకి నీరు..

గంట సేపు ఉధృతంగా వర్షం కురిసినా.. పెద్ద కాలువల్లో నీరు కదలక.. పిల్లకాలువల్లో పూడిక తీతలు జరగక.. మురికి నీరు, వర్షపు నీరు ఇళ్లల్లోకి.. రోడ్లపైకి వస్తున్నాయి. పదో వార్డులో మసీదు వెనుక, 13వ వార్డులో మున్సిపల్ ఆఫీసు వెనుక, 9వ వార్డులో వాల్మీకి వీధిలో ఇళ్లల్లోకి, ఇందిరా కాలనీ, శివనగర్ కాలనీ శివారు ప్రాంతాల్లో పరిస్థితి మరింత దుర్భంగా మారుతోంది. ఆదివారం కురిసిన కొద్ది పాటి వర్షానికే కాలువల్లో నీరు పొంగి పొర్లాయి. ప్రధాన వీధుల్లో రోడ్లపై మురికి, వర్షపు నీరు ప్రవహించాయి. దీంతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న కంభం రోడ్డులోని పెద్ద కాలువ



బూడిపోయిన కాలువ ఇదే



పెద్ద కాలువలో కదలని మురుగు నీరు





చిన్న వర్షానికి ఇళ్లలోకి, రోడ్లపైకి చేరిన నీరు

హామీలు అమలు చేయలేని కూటమి

- దద్దాల నారాయణ యాదవ్
- దిరిశవంచ, ఎడవల్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమానికి విశేష స్పందన



దిరిశవంచ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ, నేతలు

కనిగిరి రూరల్: అధికారంలోకి వచ్చి ఏడాది అయినా కూటమి సర్కార్ ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని వైఎస్సార్‌సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని దిరిశవంచ ఎడవల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం సర్పంచ్‌లు జి. వెంకటేశ్వర్లు చౌదరి, కాసుల పెద గురవయ్య, జెడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి, అల్లాటిపల్లి ప్రసాద్‌రెడ్డి, బత్తుల మాలీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో పాటు, 148 ఎన్నికల వాగ్దానాలను ఏడాది దాటినా అమలు చేయకుండా విస్మరించిందన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేశారు.

దద్దాలకు ఘన స్వాగతం

దిరిశవంచ, యడవల్లి పంచాయతీల్లో గ్రామాలకు వెళ్లిన పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు స్థానిక సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరిరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు చౌదరి, కాసుల పెద గురవయ్య, బత్తుల మాలీ, అల్లాటిపల్లి ప్రసాద్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పొంకం పెద్ద యోగి, జి. ఆదినారాయణరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, రామి సుబ్బారావు చౌదరి, శేషిరెడ్డి, సిద్దారెడ్డి, గులుగులూరి రమణారెడ్డి, చిన్న యోగి, పల్లావుల మురళీ, ఫణికుమార్, మిట్టా రమేష్‌రెడ్డి, వడ్డే రవి, గురవయ్య, జీవరత్నం, కాసుల మల్లయ్య, పిక్కిలి నరేష్, చొప్పరపు వీరాంజనేయులు, మహేంద్రారెడ్డి, చందు బ్రహ్మయ్య, పొదిలి చెన్నయ్య, వెంటయ్య, వంశీ కృష్ణా, కె. రవి, ఏసయ్య, జార్జీ, సాయి కృష్ణా, సురేంద్ర చౌదరి, పచ్చవ కృష్ణయ్య చౌదరి, చిన్న వెంకటే శ్వర్లు, మితిలక వెంకట్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ. 20 వేలు ఆర్థిక సాయం

మండలంలోని దిరశవంచలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పార్టీ కార్యకర్త మన్నెపల్లి యలమందయ్యను పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. వైద్యుల ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు అందచేశారు. అలాగే దిరిశవంచలో కీళ్ల వ్యాధి సమస్యతో బాధపడుతున్న పార్టీ కార్యకర్త నుసుం చెన్నయ్యను దద్దాల నారాయణ పరామర్శించి రూ. 10 వేలు అందజేశారు. సర్పంచ్ జి. వెంకటేశ్వర్లు చౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి రెడ్డి, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



యడవల్లిలో కరపత్ర ప్రచారంలో పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ, నేతలు



దిరిశవంచలో ఆర్థిక సాయం అందిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

దద్దాల నారాయణ యాదవ్ వితరణ



మోషేకు రూ. 20 వేలు సాయం అందిస్తున్న దద్దాల నారాయణ యాదవ్



పరామర్శిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వెలిగండ్ల, (కనిగిరి రూరల్): మండలంలోని గుడిపాటి పల్లి పంచాయతీకి చెందిన కాకర్ల మోషే (వార్డు సభ్యుడు) అతని భార్య కాకర్ల ఇస్రాంతమ్మ ఇద్దరూ.. అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం రాత్రి వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారిని పరామర్శించారు. వైద్య ఖర్చులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కంటి చూపు సమస్యతో బాధపడుతున్న గోనా దేవసాయానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం దద్దాల నారాయణ యాదవ్ అందజేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ కటికల రిబ్కా, పాపబత్తిన నాగేశ్వరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, కటికల వెంకట రత్నం, జి. ఆదినారాయణరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, తాతపుడి సురేష్ బాబు, పొల్లా సుబ్రహ్మణ్యం, తాతపుడి నాని, ఎలికా నారాయణ, గోనా దానయ్య, ఆవుల శ్రీనివాసుల రెడ్డి, నల్లబోతుల చెన్న కృష్ణయ్య, కుప్పన బోయిన వెంకటరమణయ్య, సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, బొబ్బా వెకటరెడ్డి, కత్తెర వెంకటేశ్వరరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, కేలం శేఖర్‌రెడ్డి, గంజి రవీంద్రారెడ్డి, రామణ భాస్కర్‌రెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వీరాంజనేయులు, నరేష్‌లకు పరామర్శ

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇటీవల పొగాకు రైతుల పరామర్శకు పొదిలిలో పర్యటించిన సంగతి విదితమే. ఆ సమయంలో యడవల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలైన చొప్పరపు వీరాంజనేయులు, పిక్కిలి నరేష్‌లను అక్రమంగా అరెస్ట్ చేశారు. వారు ఇటీవల కండిషన్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈమేరకు చొప్పరపు వీరాంజనేయులను, పిక్కిలి నరేష్‌లను పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి.. కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరిరెడ్డి, అల్లాటిపల్లి ప్రసాద్‌రెడ్డి, కాసుల పెద గురవయ్య, బత్తుల మాలీ, అల్లాటిపల్లి సిద్రారెడ్డి, పొంకం పెద్ద యోగి, చిన్న యోగి, ఆవుల భాస్కర్‌రెడ్డి, జి. ఆదినారాయణరెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, వాకుమల్ల రాజశేఖరరెడ్డి, పోలక సిద్దారెడ్డి, మురళీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవలో మోసం

- దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి రూరల్: అన్నదాత సుఖీభవ పథకం అమల్లో కూడా చంద్రబాబు రైతులకు మోసం చేశారని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆదివారం మాట్లాడారు. వైఎస్సార్ సీపీ హయాంలో 53.58 లక్షల మందికి లబ్ధి చేకూర్చగా.. ఇప్పుడు కేవలం 46.86 లక్షల మందికి మాత్రమే ఇచ్చి.. మిగతా వారికి వివిధ కారణాలతో ఎగనామం పెట్టారని మండిపడ్డారు. ఏడాది పాటు అన్నదాత సుఖీభవ ఇవ్వకుండా రూ. 10, 716 కోట్ల మేర మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రతి రైతుకు కేంద్రం ఇచ్చే రూ. 6 వేల సాయంతో సంబంధం లేకుండా రూ. 20 వేలు ఇస్తామని చెప్పారని.. కానీ దాన్ని నేడు రూ. 14 వేలకు తగ్గించారన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో ప్రకృతి వైపరీత్యాల వలన, విపత్తుల వలన పంటనష్టం జరిగితే 30 రోజుల్లోనే పరిహారం అందించారని గుర్తు చేశారు. రైతుల పక్షాన ఉచిత పంటల బీమా ప్రిమియం.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే భరించిందని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం ఆపథకాన్ని ఎత్తి వేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని, రైతులు తీవ్రంగా నష్ట పోయారన్నారు. చంద్రబాబు పాలనలో రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యం అయ్యాయని దద్దాల నారాయణ యాదవ్ దుయ్యబట్టారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

సీఎస్‌పురం (పామూరు): సమస్యల పరిష్కారానికి ఉద్యమం తప్ప వేరే మార్గంలేదని రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులంతా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) సీఎస్‌పురం మండల శాఖ కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక వడ్డెపాలెం పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ కమిటీ నియామకం చేయాలని డిమాండ్ చేశారు. ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు కోసం ఏపీటీఎఫ్ చేస్తున్న కృషి కొనియాడదగినదన్నారు. అనంతరం ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు ఎస్ఎం షరీఫ్, ఒంగోలు వెంకటేశ్వర్లు, షేక్ ఖాదరున్నీ సాబేగం, కేశినేని వెంకటేశ్వర్లు, మండల ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

కొండపి:

పేకాట శిబిరంపై కొండపి పోలీసులు మెరుపు దాడి చేశారు. కొండపి ఎస్సై బి.ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్న కండ్లగుంట గ్రామం శివారులో ఆదివారం తెల్లవారుజామున పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 16,831 స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సింగరాయకొండ కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, అభిషేకం




మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, అనంతరం స్వామివారికి అభిషేక కార్యక్రమం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి ఉత్సవమూర్తికి అభిషేకం గావించారు. అదేవిధంగా గోశాలలో గోపూజ నిర్వహించారు. అనంతరం మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణగాంచి స్వామివారికి సమర్పించారు.

కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ కొమ్మనేని చిన్న ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

విశ్రాంత ఎంపీడీఓ ప్రసాద్‌రావు మృతి



చీమలమర్రి ప్రసాద్‌రావు (ఫైల్)



ప్రసాద్‌రావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న వైఎం ప్రసాద్ రెడ్డి

కనిగిరి రూరల్: విశ్రాంత ఎంపీడీఓ, మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయకుడు పీఏ చీమలమర్రి ప్రసాద్‌రావు (84) ఆదివారం రాత్రి కన్నుమూశారు. పీఏ ప్రసాద్‌గా నియోజకవర్గంలో గుర్తింపు పొందారు. ఈయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తన గృహంలోనే మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ) పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు.

ప్రముఖుల సంతాపం : విశ్రాంత ఎంపీడీఓ చీమలమర్రి ప్రసాద్‌రావు మృతికి వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్ యాదవ్, కదిరి బాబురావు, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.